సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

సోమవారం, మే 20, 2024



# రుతు పవనాలు

# వచ్చేశాయ్!

- ఒక రోజు ముందుగానే అండమాన్‌కు రాక
- జూన్ మొదటి వారానికి తెలంగాణకు

2 లో



## రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి


సెల్: 99854 44342

# యాదాద్రి

3 లో

# భక్తులకు డ్రెస్ కోడ్

జూన్1 నుంచి అమల్లోకి..





# రుతు పవనాలు వచ్చేశాయ్!

- ఒక రోజు ముందుగానే అండమాన్‌కు రాక
- జూన్ మొదటి వారానికి తెలంగాణకు

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** రుతు పవనాలు వచ్చేస్తున్నాయి.! ఆదివారం అండమాన్ నికోబార్ దీవులకు చేరుకున్నాయి. వాతావరణ శాఖ అంచనా మేరకు సోమవారం అండమాన్ కు రావాల్సి ఉండగా.. ఒకరోజు ముందుగానే వచ్చేసాయి. నైరుతి రుతు పవనాలు అండమాన్ ను తాకినట్టు ఐఎండీ స్పష్టం చేసింది.

ప్రతి సంవత్సరం ఈ రుతు పవనాలు మే 18 నుంచి 20 తేదీల మధ్యలో అండమాన్ తీరాన్ని తాకుతాయి.. ఇందులో భాగంగానే ఒక రోజు ముందుగా వచ్చాయని ఈసారి చాలా చురుగ్గా కదులుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్, మాల్దీవులు, కొమోరియన్ లోని ప్రాంతాల్లో నైరుతి రుతు పవనాలు విస్తరించి ఉన్నాయి.

ఈ నెల 31న కేరళ తీరానికి చేరుకుంటాయని.. జూన్ మొదటి వారంలో రాయలసీమకు ఆ తర్వాత వారంలో తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా విస్తరిస్తాయని ఐఎండీ వెల్లడించింది. అయితే తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలు ఈ వర్షపాతం మీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటాయి.

ఈ నైరుతి రుతుపవనాలు ఎంత మేరకు కురిస్తే దాని ఆధారంగానే పత్తి, వరి వంటి కీలక పంటలు సాగు చేస్తారు.

ఈ క్రమంలో ఈ సంవత్సరం అనుకున్న సమయానికి వర్షాలు వస్తుండటంతో రైతులు ఆనందంలో ఉన్నారు. అలాగే వ్యవసాయం ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు ముందస్తుగానే చేసుకుంటున్నారు. కాగా ఈ సారి వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.





## బీజేపీ ఎలక్షన్ కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షతన సిరిసిల్ల కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎలక్షన్ గురించి సన్నాహాక సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో 11 మందితో ఎలక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలు రెడ్డబోయిన గోపి, ఆడెపు రవీందర్, నాగుల శ్రీనివాస్, శీలం రాజు, గూడూరి భాస్కర్, బోల్లం నాగరాజు, పత్తిపాక సురేష్, దమాల శ్రీకాంత్, బార్కం లక్ష్మి , ఏ వేణు ను ప్రకటించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పార్లమెంట్ జైంట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, కౌన్సిలర్ గూడూరి భాస్కర్, బొల్లం నాగరాజు, గజబింకర్ చందు, దుమల శ్రీకాంత్, బర్కం నవీన్ యాదవ్, ఎర్రం విజయ్, ఎనగంటి నరేష్, గాజుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### మాజీ కో ఆప్షన్ మెంబర్ హకీమ్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రానికి చెందిన షేక్ అనిష్ గుండె నొప్పితో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ హకీమ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట రసూల్ సలీంపాషా బాయ్, ఆమీన్, మైనార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.





# యాదాద్రి భక్తులకు డ్రెస్ కోడ్

## జూన్1వ తేదీ నుంచి అమల్లోకి..

**తెలంగాణ ప్రభ, యాదాద్రి :** తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. నరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్1నుంచి అమల్లోకి రానుంది. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతోపాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్‌లో వచ్చే భక్తులకు ఈ నియమం నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు, బోర్డులోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఫోన్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# సదరం సర్టిఫికెట్ సవరణ చేయాలి

## సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పట్టణానికి చెందిన బాధితురాలికి సదరం సర్టిఫికెట్ లో సవరణ చేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన కూస లక్ష్మి నరాల బలహీనతతో నడవలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు సదరం క్యాంప్ 5శాతం సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు. ఆమె ఇప్పుడు మంచానికే పరిమితమైదని పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్నందన్నారు. ఈ క్రమంలో సదరం సర్టిఫికెట్‌లో 5శాతం పర్సంటేజ్‌ని మార్పు చేయాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేదని భర్త కూస శంకర్ వాపోయినట్లు శ్రీనివాస్ వివరించారు. ఆదుకునే వారు, ఆప్తులు లేని వృద్ధాప్యంలో ఉన్న దంపతుల దీన స్థితిని అర్థం చేసుకుని, ఆమె వైకల్యాన్ని పరిశీలించి సదరం సర్టిఫెకెట్‌లో మార్పు చేయాలని పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యుడు పోసు రమేష్, సత్యసాయి, సేవా సమితి అధ్యక్షుడు చీకోటి అనిల్ కోరారు.





# నేడు కేబినెట్ భేటీ

- ఎన్నికల విధుల్లోని వారికి నో పర్మిషన్
- ఉమ్మడి రాజధాని, రుణమాఫీ వాయిదా వేయాలని షరతు

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలంగాణ మంత్రివర్గ సమావేశ నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చింది. సమావేశంలో చర్చించే అంశాలపై మాత్రం షరతులు విధించింది. తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో అత్యవసర విషయాలు మాత్రమే చర్చించాలని, ఎన్నికల కోడ్ ముగిసే వరకూ ఉమ్మడి రాజధాని, రుణమాఫీపై చర్చించొద్దని తెలిపింది. ఎన్నికల విధుల్లో ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లో ఈ కేబినెట్ భేటీలో పాల్గొనకూడదు అని సూచించింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీని వాయిదా వేయాలని పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం శనివారమే కేబినెట్ భేటీ నిర్వహించాలనుకుంది. కానీ, ఈసీ అనుమతి కోసం చివరి వరకు ఎదురుచూసి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో మంత్రి మండలి భేటీని వాయిదా వేయాల్సి వచ్చింది. దీంతో అనుమతి ఎప్పుడు లభిస్తే అప్పుడే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నది. అనుమతి కోసం సోమవారం ఎదురుచూసి అప్పటికీ ఈసీ స్పందిచకపోతే.. ముఖ్యమంత్రి సహా మంత్రివర్గమంతా ఢిల్లీ వెళ్ళి చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను కలిసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇవ్వడంతో ప్రభుత్వానికి కాస్త ఊరట లభించినట్టయింది. ప్రస్తుత ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించేలా ఎజెండా సిద్ధమైంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ఉన్నందున వేడుకల నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు.






# ధాన్యం కొనుగోలు పూర్తి చేశాం

## సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ఫాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో 120 మంది రైతులకు గానూ 8100 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రానికి వచ్చిన చివరి గింజ వరకు కొనుగోలు చేశామని సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో మొత్తం 20 కొనుగోలు కేంద్రాల గానూ ఆదివారం 13 కేంద్రాలలో కొనుగోలు పూర్తి చేశామన్నారు. 1139 మంది రైతులకు సంబంధించి 1,50,000 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్ కు తరలించామన్నారు. 80శాతం మంది రైతులకు ట్యాబెట్రీ పూర్తిచేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కొనుగోలుకు సహకరించిన జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పాలకవర్గ సభ్యులకు, రైతాంగానికి, సిబ్బందికి, హమాలీ సోదరులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

